


EVENING EDITION
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
ఆదివారం
14-09-2025
పేజీలు: 02



## వైసీపీ హయాంలో అవినీతి రాజ్యమేలింది:జేపీ నడ్డా

వైసీపీ హయాంలో అవినీతి రాజ్యమేలిందని కేంద్రమంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శించారు. ఇవాళ (ఆదివారం) విశాఖపట్నంలో బీజేపీ సారథ్యం యాత్ర ముగింపు సభకు ముఖ్య అతిథిగా జేపీ నడ్డా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడారు. బీజేపీ సారథ్యం యాత్ర విజయవంతంగా సాగిందని ఉద్ఘాటించారు. వైసీపీ అవినీతి పాలనకు కూటమి చరమగీతం పాడిందని చెప్పకొచ్చారు. ఎన్డీయే పాలనలో ఏపీ అభివృద్ధిలో దూసుకుపోతోందని నొక్కిచెప్పారు. 2014కు ముందు దేశంలో అసమర్థ, వారసత్వ ప్రభుత్వాలు ఉండేవని విమర్శించారు. 2014 తర్వాత దేశంలో వచ్చిన మార్పులను ప్రజలు గమనించాలని జేపీ నడ్డా సూచించారు. వైఎస్ జగన్ అక్రమాలు మొత్తం బయటపెడుతామని జేపీ నడ్డా హెచ్చరించారు.

# నేను శివ భక్తుడిని,
# నేను విషం అంతా మింగేస్తాను

ప్రధాని నరేంద్ర మోదీ నేడు (సెప్టెంబర్ 14న) అస్సాంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. 1962లో జవహర్‌లాల్ నెహ్రూ పాలనలో చైనా దురాక్రమణ వల్ల ఏర్పడిన గాయాలు ఇంకా మానలేదన్నారు. ఈ క్రమంలో మీరు నన్ను వ్యక్తిగతంగా ఎంత తిట్టినా నాకు పట్టింపు లేదు. కానీ దేశంలోని గొప్ప వ్యక్తులను అవమానించినప్పుడు, అది తీవ్రంగా బాధిస్తుందని మోదీ అన్నారు. నేను శివుని భక్తుడిని, అన్ని విషాలను మింగేస్తానన్నారు. భూపెన్ హజారికాకు భారతరత్న ఇవ్వడం సరైన నిర్ణయం కాదా, దీనిపై కాంగ్రెస్ పార్టీ అవమానించడం కరెక్టేనా అంటూ ప్రజలను ప్రశ్నించారు. కానీ కాంగ్రెస్ దేశ ఆర్థిక, రాజకీయ వ్యవస్థకు వ్యతిరేకంగా నిలుస్తుందని, అయినప్పటికీ నాకు 140 కోట్ల మంది దేశ ప్రజల ఆశీస్సులు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు.

**కాంగ్రెస్ పార్టీపై మోదీ**

ఈ సందర్భంగా మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా విమర్శలు చేశారు. కాంగ్రెస్‌కు వారి ఓటు బ్యాంకు ప్రయోజనాలే ముఖ్యమని, ఎప్పుడూ దేశ ప్రయోజనాలను పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రస్తుతం కూడా దేశ వ్యతిరేకులు, చొరబాటుదారుల రక్షకుడిగా కాంగ్రెస్ మారిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు, చొరబాట్లను ప్రోత్సహించేది. నేడు కాంగ్రెస్ చొరబాటుదారులు భారతదేశంలో శాశ్వతంగా స్థిరపడాలని, దేశ భవిష్యత్తును నిర్ణయించాలని కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు.



**ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి**

మీ సమయం ఇప్పుడు మీ చేతుల్లోనే ఉంది. ఏ ప్రాంతంలోనైనా వేగవంతమైన అభివృద్ధికి కనెక్టివిటీ చాలా ముఖ్యం. 6 దశాబ్దాల స్వాతంత్ర్యంలో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. అస్సాంలో దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది. అందులో బ్రహ్మపుత్రపై కేవలం 3 వంతెనలు మాత్రమే నిర్మించబడ్డాయి. ఇప్పుడు మీరు మా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు, 6 వంతెనలు నిర్మించినట్లు గుర్తు చేశారు. ఈ క్రమంలో నేను మరిన్ని పనులు చేయాలనుకుంటున్నానని, అసోం ప్రజలు ఆశీర్వదించాలని కోరారు ప్రధాని మోదీ.

**18 వేల కోట్ల ప్రాజెక్టులు**

ప్రధాని మోదీ నేడు అస్సాంలోని దరాంగ్ పర్యటనలో ఉన్నారు. బయో-ఇథనాల్ ప్లాంట్‌ను ప్రధాని ప్రారంభించారు. దీనిని రూ.5 వేల కోట్ల వ్యయంతో నిర్మించారు. పాలీ ప్రొపైలిన్ ప్లాంట్‌కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో రూ.18,530 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాని అస్సాంకు బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి అస్సాంకు వచ్చానని చెప్పిన మోదీ.. మా కామాఖ్య దేవి ఆశీర్వాదంతో ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందన్నారు.



## జగన్‌కు అయ్యన్నపాత్రుడు చురకలు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చురకలు అంటించారు. ప్రజాప్రతినిధుల ప్రవర్తన సమాజానికి ఆదర్శప్రాయంగా ఉండాలని సూచించారు. అసెంబ్లీకి కనీసం 50 రోజులైనా హాజరు కావాలనే నిబంధన తప్పనిసరి చేయాలని చెప్పకొచ్చారు. సభకు హాజరుకాకుండా ప్రభుత్వం గురించి జగన్ మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు అయ్యన్నపాత్రుడు.ఇవాళ(ఆదివారం) తిరుపతిలో రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల మహిళా సాధికారత కమిటీ జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో అయ్యన్నపాత్రుడు పాల్గొని మాట్లాడారు. తిరుపతి లాంటి మహా పుణ్యక్షేత్రంలో మహిళా సాధికారిక సదస్సు జరగడం మంచి పరిణామమని ఉద్ఘాటించారు. మహిళల ఆస్తిలో సగం ఆస్తి ఇచ్చినటువంటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌నేనని నొక్కిచెప్పారు. గతంలో ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు ఉన్నప్పుడు మహిళల ఆస్తి హక్కు గురించి చట్టం చేశారని గుర్తుచేశారు అయ్యన్నపాత్రుడు. ఉద్యోగాల్లో మహిళలకు ఎన్టీఆర్ రిజర్వేషన్ తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలను బలోపేతం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని నొక్కిచెప్పారు. ఒక మహిళను అసెంబ్లీకి స్పీకర్ చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శప్రాయమని తెలిపారు. తిరుపతిలో మహిళ యూనివర్సిటీని పెట్టింది కూడా ఎన్టీఆరేనని గుర్తుచేశారు. ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ హోం మినిస్టర్‌గా వంగలపూడి అనితను పరిచయం చేశారు. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో ముగ్గురు మహిళలకు సీఎం చంద్రబాబు స్థానం కల్పించారని ఉద్ఘాటించారు. మిగిలిన రాష్ట్రాలు కూడా ఈ విషయాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అయ్యన్నపాత్రుడు సూచించారు.



## మహిళా సాధికారతపై ఓం బిర్లా కీలక వ్యాఖ్యలు

మహిళలకు గౌరవం ఇవ్వడం భారతదేశ సంప్రదాయమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఉద్ఘాటించారు. ఇవాళ(ఆదివారం) తిరుపతిలో రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల మహిళా సాధికారత కమిటీ జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఓం బిర్లా పాల్గొని మాట్లాడారు. మహిళల భాగస్వామ్యం లేకుండా ఏ దేశం అభివృద్ధి చెందలేదని చెప్పకొచ్చారు. మహిళల అభివృద్ధికి రాజ్యాంగం అనేక నిబంధనలు రూపొందించిందని గుర్తుచేశారు. మహిళా సాధికారత ఒకరోజులో సాధ్యం కాదని స్పష్టం చేశారు. అనేక కార్యక్రమాలు చేపడుతూ ఉంటేనే మహిళా సాధికారత సాధించగలమని ఓం బిర్లా పేర్కొన్నారు.

## విమర్శించే అర్హత మీకు లేదు: కందుల దుర్గేష్

ప్రజా సమస్యల పరిష్కారంలో ఏపి డిప్యూటి సిఎం పవన కళ్యాణ్ అలసత్వం వహించలేదని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. కందుల దుర్గేష్ వైసిపి మాజీ మంత్రి ఆర్ కె రోజాపై ఫైరయ్యారు. తమకు కబ్జాలు, దొంగ వ్యాపారాలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రోజా జబర్దస్త్ లో పాల్గొనలేదానని, జబర్దస్త్ లో అనేక విన్యాసాలు చేసిన రోజా మాట్లాడేందుకు అర్హత ఉందానని ప్రశ్నించారు.

## విరాట్ 50 ఏళ్లు ఆడొచ్చు..! తాలిబన్ నేత హక్కానీ కీలక కామెంట్స్..!



భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించడంపై భారత్‌తో పాటు పలు దేశాల్లోనూ అభిమానులు నిరాశకు గురయ్యారు. కోహ్లీకి అభిమాని అయిన ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ నేత, ఇస్లామిక్ ఎమిరేట్ ప్రముఖ నాయకుల్లో ఒకరైన అనస్ హక్కానీ సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కోహ్లీకి స్పెషల్ అప్పీల్ చేశాడు. రోహిత్ రిటైర్మెంట్ సైతం తన స్పందన చెప్పారు. అనస్ హక్కానీ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'రోహిత్ టెస్టు రిటైర్మెంట్ సరైందే. కానీ, కోహ్లీ రిటైర్మెంట్ వెనుక కారణాలు నాకు అర్థం కాలేదు. ప్రపంచంలో చాలా తక్కువ మంది ఆటగాళ్లు చాలా ప్రత్యేకం. విరాట్ 50 ఏళ్ల వరకు ఆడాలని నేను కోరుకుంటున్నాను' అన్నారు. భారత మీడియా కోహ్లీని ఇబ్బంది పెట్టి ఉండవచ్చని.. అందుకు ఈ నిర్ణయం తీసుకొని ఉండవచ్చని హక్కానీ వ్యాఖ్యానించారు. అతనికి ఇంకా సమయం ఉందని.. జోరూట్ సచిన్ టెస్ట్ రికార్డుకు చేరువయ్యాడని గుర్తు చేశాడు. విరాట్ కోహ్లీ ఈ ఏడాది మే 12న టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించారు. పదివేల టెస్ట్ పరుగులకు 770 పరుగులు దూరంలో ఉన్నాడు. అంతకు ముందు మే 7న రోహిత్ శర్మ రిటైర్‌మెంట్ ప్రకటించారు. కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ తర్వాత.. టెస్ట్ కెప్టెన్సీని యువ బ్యాట్స్‌మెన్ శుభ్‌మాన్ గిల్‌కు అప్పగించారు. గిల్ కెప్టెన్సీలో భారత్ ఇంగ్లండ్‌లో పర్యటించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకుంది. విరాట్, రోహిత్ శర్మ వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నారు. అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచుల వన్డే సిరీస్‌లో ఇద్దరు తిరిగి వస్తారని భావిస్తున్నారు.

## కర్ర శ్రీహరి మృతి పట్ల కేటీఆర్ సంతాపం

బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మృతి పట్ల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలిపారు. నాలుగు దశాబ్దాల పాటు సర్పంచ్, పాక్స్ చైర్మన్, ఎంపీపీ, జడ్పీటీసీగా ఎన్నో పదవుల్లో ప్రజాసేవ చేస్తూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన, పారదర్శకతకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. కర్ర శ్రీహరి మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కేటీఆర్ అన్నారు. నిజాయితీ, అంకితభావం, నిస్వార్థ సేవలతో ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడిగా కర్ర శ్రీహరి ఎప్పటికీ నిలిచిపోతారని ఆయన అభిప్రాయపడ్డారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి ఆయన మృతి తీరని లోటు అని కేటీఆర్ అన్నారు. కర్ర శ్రీహరి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

## పసిఫిక్ సముద్రం అడుగు భాగంలో అరుదైన చేపలు..!



పసిఫిక్ సముద్రం అడుగు భాగంలో మూడు సరికొత్త క్యూట్ చేపలను బయాలజిస్టులు కనుగొన్నారు. సముద్రంలో వేల అడుగుల లోతున ఇవి సంచరిస్తున్నట్లు గుర్తించారు. పింక్ రంగులో ఉండే బొడిపెలున్న స్నెయిల్ ఫిష్ కెమెరాలకు చిక్కింది. సాధారణంగా నీటి అడుగు భాగంలో పదునైన దంతాలుండే మాన్‌స్టర్ లాంటి జీవులుంటాయని భావిస్తుంటారు. కానీ స్నెయిల్ ఫిష్ క్యూట్‌గా ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. గత నెల 27న 'బయోవన్' జర్నల్‌లో ప్రచురించిన పత్రంలో ఈ చేపల పేర్లను వారు వెల్లడించారు. రౌండ్‌గా తల ఉన్న పింక్ చేపకు కేర్‌ప్రొక్టస్ కొలికలి అని, నల్లని రౌండ్ తల ఉన్న చేపకు కేర్‌ప్రొక్టస్ యాన్సెయి అని, పొడవుగా ఉన్న చేపకు పారాలిపారిస్ ఎమ్ అని పేర్లు పెట్టారు. ఇందులో బంపీ స్నెయిల్ ఫిష్ సముద్ర ఉపరితలం నుంచి 10,722 అడుగుల లోతున ఉంటుంది. మిగిలిన రెండు చేపలు 13,513 అడుగుల లోతున ఉంటాయి.



## వారెవ్వా.. ఏం అందం

అందాల భామ మృణాల్ ఠాకూర్ క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. మరాఠీ బుల్లితెరపైకి నటిగా ఎంట్రీ ఇచ్చిన ఆమె.. ఆ తర్వాత నెమ్మదిగా కథానాయికగా మారింది. హిందీలో హీరోయిన్ ఆఫర్స్ అందుకుంటూ అద్భుతమైన నటనతో మెప్పించింది. మృణాల్ కు ఎక్కువగా క్రేజ్ వచ్చింది మాత్రం తెలుగు సినిమాతోనే.డైరెక్టర్ హను రాఘవపూడి తెరకెక్కించిన సీతారామం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఈ ముద్దుగుమ్మ. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఇందులో సీతామహాలక్ష్మి పాత్రలో అందం, అభినయంతో కట్టిపడేసింది. దీంతో తెలుగులో వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి.హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి సినిమాలతో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంది. తెలుగుతోపాటు అటు హిందీలోనూ మరిన్ని ఆఫర్స్ అందుకుంది. అయితే ఫ్యామిలీ మ్యాన్ సినిమా తర్వాత మృణాల్ సైలెంట్ అయ్యింది. ఈ సినిమా నిరాశపరచడంతో మృణాల్ కు అంతగా ఆఫర్స్ రావడం లేదు అని గుసగుసలు వినిపిస్తున్నాయి.అందువల్లే చాలా ఆఫర్స్ కు నో చెప్పా.. ఆతర్వాత నా పేరెంట్స్ ను కూర్చోబెట్టి వివరించా.. ఇంటిమేట్ సీన్స్ అనేవి సినిమాలో భాగమే.. నేను నో చెప్పడం వల్ల మంచి అవకాశాలను మిస్ చేసుకున్నా.. అలా అని అన్ని అలాంటి సినిమాలే చేస్తానని కాదు అంటూ చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM




## వక్ఫ్ చట్టం సవరణలపై రేపు సుప్రీం రూలింగ్

వక్ఫ్ సవరణ చట్టం 2025 పై సుప్రీంకోర్టు సోమవారం తమ మధ్యంతర ఉత్తర్వులు వెలువరిస్తుంది. ఈ చట్టం సవరణలను సవాలు చేస్తూ పలు పిటిషన్లు దాఖలు అయ్యాయి. వీటి విచారణ ముగిసింది. చట్ట సవరణలో మూడు ప్రధాన అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. కోర్టుల ద్వారా వినియోగదారుల ద్వారా, ఒప్పందాల ద్వారా సంతరించుకున్న ఆస్తుల డినోటిఫై వంటి కీలక విషయాలపై అత్యున్నత న్యాయస్థానం తీర్పు మధ్యంతర రీతిలో వెలువడుతుంది. ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్‌తో కూడిన ధర్మాసనం మధ్యంతర ఆదేశాలపై తమ నిర్ణయాన్ని మే 22వ తేదీన రిజర్వ్ చేసి ఉంచింది వక్ఫ్ చట్టం ద్వారా కొన్ని ప్రాంతాలలో భూములు, ఆస్తుల సమీకరణలు వివాదాస్పదం అయ్యాయి. ఇది సుప్రీంకోర్టు విచారణ దాకా వెళ్లాయి. సోమవారం సుప్రీంకోర్టు వెలువరించే కీలక తీర్పులతో కూడిన జాబితాను సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. వక్ఫ్ భూముల డినోటిఫై అంశంపై ప్రధానంగా సుప్రీంకోర్టు మధ్యంతర ఆదేశాలు వెలువడుతాయి. చట్టం సవరణలను సవాలు చేసిన వారి తరఫు న్యాయవాదులు, కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ వాదనలను మూడు రోజుల పాటు ధర్మాసనం విన్న తరువాత తీర్పును రిజర్వ్ చేశారు. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలోకి సభ్యులను తీసుకోవడం, నిర్మాణ స్వరూపంపై కూడా విచారణ జరిగింది. ఎక్స్ అఫిషియో సభ్యులు మినహాయిస్తే కేవలం ముస్లింలే బోర్డులను నిర్వహించాల్సి ఉంటుందని బలీయ వాదనలు తలెత్తాయి.



## నాగోల్‌లో భార్య గొంతు కోసిన భర్త

రంగారెడ్డి జిల్లా నాగోల్ పోలీసు స్టేషన్ పరిధిలో దారుణం వెలుగులోకి వచ్చింది. భార్య గొంతు భర్త కోశాడు. దీంతో వెంటనే ఆమెను సుప్రజ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం_ _ _ గత సంవత్సరం మహాలక్ష్మి(20)ని వేణుగోపాల్ కు వివాహం చేసుకున్నాడు. వివాహ వేడుకలో అల్లుడికి రూ. 20 లక్షల కట్నం ఆమె తల్లిదండ్రులు ముట్టజెప్పారు. అదనపు కట్నం తీసుకరావాలని పెళ్ళైన నెల నుండే భార్యను పలుమార్లు చితకబాదాడు. పెద్దల సమక్షంలో భర్త కౌన్సిలింగ్ ఇచ్చిన కూడా అతడి తీరు మారలేదు. ఆదివారం ఉదయం భార్యతో గొడవ పడి ఆమె గొంతు కోశాడు. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని ఆమెను సుప్రజ ఆస్పత్రికి తరలించారు. భర్త వేణుగోపాల్ ను పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. ఎమెర్జెన్సీ సమయంలో బాధితురాలి తల్లిదండ్రులు ఆస్పత్రికి రాలేదు. అణా పైస చెల్లించకున్న సదరు మహిళ ప్రాణాలను కాపాడేందుకు సుప్రజా ఆస్పత్రి యాజమాన్యం చికిత్స అందిస్తుంది. మొదట ఆమె ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో సర్జరీ కూడా ప్రారంభించారు.

### నడిరోడ్డుపై ప్రియురాలిని తుపాకీతో కాల్చి చంపి....

## ప్రియుడు హల్ చల్




ప్రియుడు, ప్రియురాలు మధ్య మనస్పర్థలు రావడంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్తుండగా ఆమెను తుపాకీతో కాల్చి చంపాడు. ఈ సంఘటన మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం_ _ _. గ్వాలియర్‌లో అరవింద్ పరిహార్ అనే కాంట్రాక్టర్ నివసిస్తున్నాడు. నందిని అనే యువతితో(28) అతడు సహజీవనం చేస్తున్నాడు. ఇద్దరు మధ్య మనస్పర్థలు రావడంతో విడివిడిగా ఉంటున్నారు. అరవింద్‌తో ప్రాణహాని ఉందని పోలీస్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. శనివారం ఫిర్యాదు చేయడానికి ఎస్పి కార్యాలయానికి వెళ్తుండగా రూప్ సింగ్ కార్యాలయానికి సమీపంలో ఆమెను అరవింద్ అడ్డుకొని కాల్పులు జరిపాడు. ఆమె అక్కడికక్కడే కూలిపోయింది. అతడు పక్కనే తుపాకీ పట్టుకొని కూర్చున్నాడు. స్థానికులు భయంతో వణికిపోయారు. పోలీసులు దగ్గరికి వచ్చేందుకు ప్రయత్నించగా నిందితుడు తుపాకీతో బెదిరించాడు. దీంతో బాష్పవాయువు ప్రయోగించి అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. 2017లో ఓ హత్య కేసులో నందిని నిందితురాలుగా ఉన్నారు.

### ఓవైపు 'బాయ్‌కాట్' ట్రెండ్..

## ఆటగాళ్లకు గంభీర్ సలహా ఇదే




ఆసియాకప్-2025లో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఆదివారం మ్యాచ్ జరగనుంది. అయితే ఇన్ని రోజులు లేని నిరసనలు సరిగ్గా మ్యాచ్‌కి ముందు ఉధృతిగా మారాయి. ఈ మ్యాచ్‌కి బాయ్‌కాట్ చేయాలంటూ కొందరు నిరసన తెలుపుతూ సోషల్‌మీడియాలో 'బాయ్‌కాట్'ను ట్రెండ్ చేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఈ మ్యాచ్‌లో భారత్ పాల్గొనవద్దని డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే ఈ హైటెన్షన్ నేపథ్యంలో టీం ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ట్రెండ్ కారణంగా ఆటగాళ్లు ఏకగ్రత కోల్పోకుండా.. ప్రొఫెషనల్ క్రికెటర్లుగా ఉండాలని సూచినట్లు సహాయక కోచ్ రైన్ టెన్ దస్కతే తెలిపారు. మ్యాచ్‌కి ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో కోచ్, కెప్టెన్‌ల బదులుగా దస్కతే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల భావోద్వేగాలు క్రికెటర్లపై అదనపు ఒత్తిడిగా భావిస్తున్నారా?. అని అడిన ప్రశ్నకు ''దేశ ప్రజల సెంటిమెంట్లు, భావాలపై మాకు అవగాహన ఉంది. గంభీర్ కూడా ఆటగాళ్లను ప్రొఫెనల్‌గా ఉండాలని సూచించారు. మన నియంత్రణలో లేని వాటి గురించి ఆందోళన అవసరం లేదు. భారతీయులు అత్యంత కరుణ కలిగిన వాళ్లు. వాళ్ల బాధని క్రికెటర్లు పంచుకుంటారు. ఇలాంటి సమయంలో ప్రతి మాట జాగ్రత్తగా వాడాలి. ఇలాంటి పరిస్థితులు వస్తాయనుకోలేదు. అయితే, కేంద్ర ప్రభుత్వ విధానం ఎలా ఉంటే అలా నడుచుకుంటున్నాం. జట్టులో ప్రతి ఆటగాడు భావోద్వేగాలను కంట్రోల్ చేసుకోవాలి'' అని దస్కతె తెలిపారు.

### రాజగోపాల్ రెడ్డి అంశం..

## మల్లు రవి షాకింగ్ కామెంట్స్



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశంపై కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి స్పందించారు. రాజగోపాల్ రెడ్డిపై ఫిర్యాదు వస్తే చర్చిస్తానని చెప్పకొచ్చారు. రాజగోపాల్ రెడ్డిపై ఎవరో ఇంట్రెస్ట్ చూపిస్తే కమిటీ చర్చించదని స్పష్టం చేశారు. ఇవాళ(ఆదివారం) గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా మల్లు రవి మీడియాతో మాట్లాడారు. అలాగే, సిద్దిపేట డీసీసీ నర్సారెడ్డిపై గజ్వేల్ దళితులు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ విషయంపై నర్సారెడ్డిని వివరణ ఇవ్వాలని కోరామని పేర్కొన్నారు. పూజల హరికృష్ణపై ఫిర్యాదు వస్తే వివరణ అడిగామని చెప్పకొచ్చారు. కాంగ్రెస్‌లో చేరికలను ఆహ్వానించామని తెలిపారు. ఇంట్రెస్ట్ ఉన్న నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరాలని సూచించారు. మీడియా ముందు అంతర్గత విషయాలు మాట్లాడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు మల్లు రవి. మాజీ మంత్రి కేటీఆర్ తాను తవ్వుకున్న గోతిలో తానే పడ్డారని విమర్శించారు. కేటీఆర్ రాజకీయ నాయకుడు అయితే తాము సన్యాసులమా? అని ఫైర్ అయ్యారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్‌లో చేర్చుకున్న ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించారా అని ప్రశ్నించారు. గత పదేళ్లు ఏం చేశారో కేటీఆర్ చూసుకోని తమను ప్రశ్నించాలని హితవు పలికారు. ఎమ్మెల్యేలు పార్టీ మారలేదంటే కేటీఆర్‌కు అంత ఇబ్బంది ఎందుకని మల్లు రవి నిలదీశారు.

## కొండా సురేఖ vs నాయిని



మంత్రి కొండా సురేఖ, ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. కొండా సురేఖ లాగా పూటకో పార్టీ మారితే తాను కూడా 5 సార్లు ఎమ్మెల్యే అయ్యేవాడినని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కొండా సురేఖ వ్యాఖ్యలకు రాజేందర్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. అంతకు ముందు నాయిని రాజేందర్ రెడ్డిపై మంత్రి కొండా సురేఖ ఘాటు విమర్శలు చేశారు. నాయిని ఏదో లక్కీగా ఎమ్మెల్యేగా గెలిచారన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి తన కంటే చిన్నోడు అని, ఏదో అదృష్టంలో ఎమ్మెల్యే అయ్యాడని, ఒకరు ఇద్దరు ధర్మకర్తలను నియామకం చేసే అధికారం కూడా తనకు లేదా? అని కొండా సురేఖ ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ నేత కొండా మురళీ వర్సెస్ ఎంఎల్ఎ ధర్మారెడ్డి మధ్య వర్గ విభేధాలు వచ్చిన విషయం తెలిసిందే. తన గురించి మాట్లాడేంత స్థాయి ఎంఎల్ఎ ధర్మారెడ్డికి లేదని కాంగ్రెస్ నేత కొండా మురళి మండిపడ్డారు. ధర్మారెడ్డి వ్యాఖ్యలకు కొండా రీకౌంటర్ ఇచ్చారు. ధర్మారెడ్డి అరాచకాలు భరించలేకే ఆయన కార్యకర్తలు తన వెంట వచ్చారన్నారు. ధర్మారెడ్డికి తన ఇల్లు గేటు కూడా తెలియదని దుయ్యబట్టారు. మహిళలను అవమానించింది ఆయన కాదా? అని కొండా ప్రశ్నించారు. ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి ఏమో కానీ ఆయన అరాచకాలు అందరూ చెబుతారని కొండా ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.




## ఫైనల్లో మీనాక్షి

ప్రతిష్టాత్మక ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత మహిళా బాక్సర్ల అద్భుత ప్రదర్శన కొనసాగుతున్నది. శనివారం జరిగిన మహిళల 48కిలోల సెమీఫైనల్‌లో యువ బాక్సర్ మీనాక్షి హుడా 5-0 తేడాతో లుట్సాఖనీ అట్లాంటెసెట్సెగ్(మంగోలియా)పై ఘన విజయం సాధించింది. టోర్నీలో పోటీకి దిగింది తొలిసారే అయినా ఏ మాత్రం వెనుకకు తగ్గని మీనాక్షి ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ పసిడి పోరులోకి దూసుకెళ్లింది. మాజీ ఆసియా చాంపియన్, ప్రపంచకప్ రజత విజేత అయిన మీనాక్షి పదునైన పంచ్‌లతో ప్రత్యర్థులకు దడ పుట్టిస్తున్నది.

### యూరియా కోసం క్యూలైన్‌లో నిల్చున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్



కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. నెలల తరబడి కేంద్రాల చుట్టూ తిరిగినప్పటికీ ఒక్క బస్తా కూడా దొరకడం లేదు. దీంతో యూరియా ఇస్తారనే సమాచారం తెలిసిన వెంటనే కేంద్రాలకు వెళ్లి అర్ధరాత్రి నుంచే పడిగాపులు కాస్తున్నారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌కు కూడా యూరియా తిప్పలు తప్పలేదు. ఆమె కూడా యూరియా కోసం క్యూలైన్‌లో గంటల తరబడి వేచివున్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్దతండాలో సత్యవతి రాథోడ్‌కు ఐదున్నర ఎకరాల భూమి ఉంది. దానికోసం యూరియా బస్తాల కోసం ఆమె గుండ్రాతిమడుగు రైతు వేదిక వద్దకు ఆదివారం నాడు వచ్చారు. యూరియా బస్తాల కోసం క్యూలైన్‌లో నిల్చున్నారు. తీరా ఆమె లైన్ వచ్చేసరికి ఒక్క బస్తా మాత్రమే అధికారులు ఇచ్చారు.



## దీపికా పదుకొణె హాట్ లుక్స్

సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో 2022లో తెరకెక్కిన గుంగూబాయి కథియావాడి బ్లాక్ బస్టర్ అయ్యింది. ఇందులో అలియా భట్ అద్భుతంగా నటించి ఏకంగా జాతీయ ఉత్తమ నటి అవార్డు అందుకుంది. అయితే ఈ సినిమా ఆఫర్ ముందుగా దీపికాకే వచ్చిందట. కానీ అప్పుడు కొన్ని కారణాల వల్ల దీపికా ఆ సినిమాను చేయలేకపోయింది. ఇక బాలీవుడ్ చాక్లెట్ బాయ్ రణబీర్ కపూర్ హీరోగా 2011లో వచ్చిన రాక్‌స్టార్ సినిమాలో కూడా దీపికానే హీరోయిన్ గా చేయాల్సిందట. అయితే డేట్స్ అడ్జెస్ట్ కాకపోవడంతో తప్పుకుందట. అలాగే 2016లో సల్మాన్ బ్లాక్ బస్టర్ మూవీలో హీరోయిన్ ఆఫర్ కూడా ముందు దీపిక దగ్గరికే వెళ్లిందట. కానీ అప్పుడు కూడా వేరే సినిమాలతో బిజీగా ఉండడం వల్ల ఆ సినిమా ఛాన్స్ కాస్తా అనుష్క శర్మకు వెళ్లిపోయింది. ఈ మూవీ కూడా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఇవే కాదు 2015లో వచ్చి ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్7, 2013లో ధూమ్3 సినిమాల ఆఫర్లు కూడా ముందుగా దీపికకే వచ్చాయట. కానీ డేట్స్ సర్దుబాటు చేయలేక తప్పుకుందట. ఇక షారుఖ్ ఖాన్ జబ్ తక్ హై జాన్ సినిమాలో కోసం కూడా ముందుగా దీపికానే అప్రోచ్ అయ్యారట.

## కుమారుడిని చంపి.. మూటకట్టి మూసీలో పడేశాడు



అనారోగ్య సమస్యలు ఉన్నాయని కుమారుడిని కన్నతండ్రి చంపేసి మూట కట్టి మూసీలో పడేశాడు. ఈ సంఘటన హైదరాబాద్ లోని పాతబస్తీ ప్రాంతం బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలలో జరిగింది. మహమ్మద్ అక్బర్ అనే వ్యక్తి బండ్లగూడలో నివసిస్తున్నాడు. అతడికి అనారోగ్య సమస్యలతో ఉన్న కుమారుడు ఉన్నాడు. దీంతో కుమారుడు చంపి అనంతరం సంచిలో మూటకట్టాడు. బాలుడి మృతదేహాన్ని సంచిలో తీసుకెళ్లి నయా పుల్ బ్రిడ్జి పైనుంచి మూసీలో పడేశాడు. ఆపై ఏమీ తెలియదన్నట్లు బాబు కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులకు అతడిపై అనుమానం రావడంతో అదుపులోకి తీసుకొని తనదైన శైలిలో ప్రశ్నించడంతో నిజాలు ఒప్పుకున్నాడు. బాలుడి మృతదేహం కోసం బండ్లగూడ పోలీసులు, హైడ్రా, ఎన్ డిఆర్ ఎఫ్ సిబ్బంది. గాలింపు చర్యలు చేపట్టింది.